ప్రజాశక్తి

బుధవారం 26 నవంబర్ 2025

5

అల్లూరి సీతారామరాజు

మన్యంలో దట్టంగా పొగ మంచు

ప్రజాశక్తి-దుంబ్రిగుడ:-శీతాకాలం అధికం కావడంతో మన్యంలో గత రెండు రోజుల నుంచి దట్టమైన పొగ మంచు కురుస్తోంది. రాత్రి నుంచి ఉదయం సుమారు 9 గంటల వరకు దట్టమైన పొగ మంచు కురుస్తుంది. దట్టమైన పొగ మంచు కారణంగా రోడ్డు కనబడక పోవడంతో రాకపోకలు సాగించే వాహనదారులు లైట్లు వేసుకుని రవాణా చేస్తున్నారు. మండలంలో మంగళవారం ఉదయం దట్టమైన పొగ మంచుకు చలి తీవ్రత కూడా ఎక్కువగా ఉండటంతో స్థానిక మండల గిరిజనులు, పర్యాటకులు చలి మంటలు వేసుకొని చలి కాచుకుంటున్నారు.

రోడ్డుపై పొగ మంచు

అరకులోయలో తాగునీటి సమస్యపై ఆందోళన

కుళాయి వద్ద ఆందోళన చేపడుతున్న నేతలు, మహిళలు

ప్రజాశక్తి-అరకులోయ:ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయలో గత వారం రోజులుగా తాగు నీరు లేక అరకులోయ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వేసవి రాకముందే అరకులోయలో నీటి ఎద్దడి ఏర్పడడంతో స్థానిక వాసులు చుక్కనీరు దొరకక గొంతు ఎండి అల్లాడుతున్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ, పంచాయితీ నిర్వాహకం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని తక్షణమే మంచినీటి సరఫరా చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సరభగుడ హౌసింగ్ కాలనీ నీటి కుళాయి వద్ద ఆ కాలని వాసులు నిరసన తెలిపారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి అరకులోయ పట్టణంలో నీరు అందించాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ, ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయలో గత వారం రోజుల నుండి మంచినీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారన్నారు. తక్షణమే అధికారులు స్పందించి అరక వేలి మండల కేంద్రంలోని సి కాలనీ, బి కాలనీ, పోస్ట్ ఆఫీస్ కాలనీ, శరభ గూడ హౌసింగ్ కాలనీ, రెంటల్ హౌసింగ్, ప్రభుత్వ ఆసుపత్రి, శరభగుడ, ఆదివాసి కాలనీ, కొండవీధి, అరకులోయ టౌన్షిప్లో ప్రలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.

అరకులోయ టౌన్ షిప్ పరిధిలో సుమారు పదివేల మంది జనాభా కలిగి ఉన్నారని, గత వారం రోజుల నుండి మంచినీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కారం చేయకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శర్భగుడ హౌసింగ్ కాలనీ మహిళలు పూర్ణిమ, వరహాలమ్మ, కాసులమ్మ,లక్ష్మి శాంతి,బుజ్జి,డొమిని, సర్భగూడ హౌసింగ్ కాలనీ యూత్ శ్రీను కుమార్, జనార్దన్,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యతకు తిలోదకాలు..

- అధ్వానంగా ముంజవరపాడు కిండర్ కాలనీ రోడ్డు
- రహదారిపై మొలచిన గడ్డి
- వేసిన వారం రోజులకే రహదారి చిద్రం
- ఆందోళన చెందొద్దు ఇంకా పనులు చేయాలి : డిఇ

పెచ్చులు, పెచ్చులుగా ఊడుతున్న తారు

రహదారిపై మొలచిన గడ్డి

ప్రజాశక్తి-రాజవొమ్మంగి: మండలంలోని ముంజవరపాడు గ్రామం నుంచి కిండర్ కాలనీ వరకు సుమారు 8 కిలోమీటర్ల మేర ఉపాధి హామీ నిధులతో రహదారి నిర్మించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూ 3.5 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ బిటి రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని ముంజవరపాడు పీసా కమిటీ కార్యదర్శి నాని తదితరులు ఆరోపించారు. ఎస్ఆర్ఎస్ గ్రూంటులో భాగంగా రాజవొమ్మంగి మండలంలోని ముంజవరపాడు-కింద్ర కాలనీ రోడ్డుకి గత ప్రభుత్వంలో అప్పట్టి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించారు. అయితే పనులు ప్రారంభమైన కొద్ది రోజులకే ఎన్నికలకోడ్ నేపథ్యంలో పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇటీవల పనులు పున:ప్రారంభించారు. గత వారం రోడ్డుపై తారువేసి నిర్మాణం పూర్తి చేసారు.

మంగళవారం ఆ రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు రోడ్డుపై చిన్న చిన్న మొక్కలు పైకి రావడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కేవలం చిన్నపాటి పొరలా మాత్రమే రోడ్డును నిర్మించారని దీంతో తారు రోడ్డు పెచ్చులు ఊడిపోతోందని ఆరోపి స్తున్నారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు పూర్తిస్థాయి దర్యాప్తు చేయలని గిరిజనులు కోరుతున్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించలేదు

బిటి రహదారి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించలేదు. దీనివల్ల రోడ్డు అధ్వానంగా తయారైంది. గడ్డి మొక్కలు మొలిచాయి. తక్షణం సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలి.

-నాని, పీసా కమిటీ చైర్మన్, ముంజవరపాడు

నాణ్యతా ప్రమాణాలతో రహదారి నిర్మాణం

ముంజవరపాడు నుండి కింద్ర కాలనీ వరకు నిర్మించిన రహదారి పనుల్లో పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటించాం. రహదారికి బెర్మలు, ఇతర పనులు చేయాల్సి ఉంది. త్వరలోనే పనులు పూర్తి చేస్తాం. ప్రయాణికులు ఆందోళన చెందవద్దు.

- గౌతమి, గిరిజన సంక్షేమ శాఖ డిఇ

ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయకుంటే చర్యలు

కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు: ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా(ఈసిఐ)ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి ఏ ఎస్ దినేష్ కుమార్ మంగళవారం జిల్లాలోని అరకు, పాడేరు, రంపచోడవరం 3 నియోజకవర్గాల ఓటర్ల మ్యాపింగ్పై ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. 2002 నాటి ఓటర్ల మ్యాపింగ్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 లక్ష్యంగా, 2002 సంవత్సరంలో 35 ఏళ్లు పైబడిన ఎలక్టార్స్ 2025లో కూడా ఉన్నట్లయితే, వారందరి మ్యాపింగ్ను వెంటనే పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు అన్ని నియోజకవర్గాల ఈఆర్ ఓ లు, తహశీల్దార్లు, సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్స్ యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పాడేరు నియోజకవర్గంలోని జీ. మాడుగుల, కొయ్యూరు మండలాలతో పాటు, రంపచోడవరం నియోజకవర్గంలోని వై.రామవరం ప్రాంతంలో ఎలక్టార్స్ మ్యాపింగ్ ఎక్కువగా పెండింగ్లో ఉన్నట్టు కలెక్టర్ గుర్తించారు. తక్కువ నమోదు కారణంగా పాడేరు నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (జాయింట్ కలెక్టర్) ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నవంబర్ 27వ తేదీన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) వీడియో కాన్ఫరెన్స్ ఉన్నందున, ఈ రెండు రోజుల్లో ప్రొజనీ మ్యాపింగ్ మొత్తం పూర్తి చేయాలని కలెక్టర్ గట్టిగా హెచ్చరించారు. రెండు రోజుల్లో పురోగతి మెరుగుపరచకపోతే, సంబంధిత బిఎల్ఓలకు షోకాజ్ నోటీస్ ఇవ్వడంతో పాటు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రోగ్రెస్ లేని బిఎల్ఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. డిసెంబర్ 7వ తేదీన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ అల్లూరి జిల్లాను సందర్శిస్తారని, ఆ సమయానికి 2002 నుండి 2025 వరకు ఎలక్టార్స్ మ్యాపింగ్ శతశాతం పూర్తి చేయాలని సూచించారు. లోపాలు ఉంటే తహశీల్దార్లపై/ ఏ ఈ ఆర్ ఓ ల పై కూడా కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. బిఎల్ఓలుగా పనిచేస్తున్న వీఆర్వోలకు, విలేజ్ సర్వేయర్లతో పాటు, వ్యవసాయ సహాయకులు, ఎనర్జీ అసిస్టెంట్లు, ఫిషరీస్ అసిస్టెంట్లు, వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు సహా ఇతర శాఖల సిబ్బంది కూడా తమ పనిని పూర్తిగా కేంద్రీకరించాలని ఆదేశించారు. దీనికి ఎంపీడీవో లు, సంబంధిత ఉన్నతాధికారులు పూర్తి సహకారం అందించాలని కోరారు. మ్యాపింగ్తో పాటు, కొత్తగా నమోదైన ఓటర్ల దరఖాస్తులు, చనిపోయిన ఓటర్ల తొలగింపు, ఓటర్ కార్డుల్లో సవరణలు, మైగ్రేషన్/షిఫ్టింగ్ దరఖాస్తులను కూడా వెంటనే విచారణ చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, పాడేరు ఆర్డిఓ ఎం వి ఎస్ లోకేశ్వర రావు, తహసీల్దార్లు, సూపర్వైజర్లు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరికాదు

గిరిజన సంక్షేమ సంఘం డైరెక్టర్ ఆదేశాలు ఉపసంహరించాలి

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సోడె నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కూనవరం: ఉపాధ్యాయులను అన్నింటికీ బాధ్యులను చేయడం సరికాదని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సోడె నాగేశ్వరరావు అన్నారు. కూనవరం మండల కేంద్రంలోని జిపిఎస్ టేకులబోరులో యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం అనిగె నాగేశ్వరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సోడె నాగేశ్వరరావు మాట్లాడుతూ నవంబర్ 18న గిరిజన సంక్షేమ సంఘం డైరెక్టర్ నిర్వహించిన వెబెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులు రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకూ విధులు నిర్వహించాలని, అలాగే ఉదయం 6 గంటలకు తప్పనిసరిగా ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని ఆదేశించారని, అలాగే మూడోవంతు ఉపాధ్యాయులు రాత్రిపూట బస చేయాలనీ ఆదేశించడమే కాకుండా విద్యార్థుల ఆరోగ్యానికి సైతం ఉపాధ్యాయులనే ఏకపక్షంగా బాధ్యుల్నీ చేయడాన్ని యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గిరిజన సంక్షేమ సంఘం డైరెక్టర్ ఇచ్చిన ఆదేశాలు వెంటనే ఉపసంహరించు కోవాలని యుటిఎఫ్ డిమాండ్ చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కన్నారావు, చందు శ్రీనివాస్, నాగేశ్వరావు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సోడె నాగేశ్వరరావు

కోరాపల్లిలో 'రైతన్నా మీకోసం'

ప్రజాశక్తి-జి.మాడుగుల: మండలంలో కోరాపల్లి కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రైతన్న 'మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ, పంచసూత్రాలను చదివి వినిపించారు. ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో మేలు చేస్తుందో వివరించారు. రైతులు పర్యావరణానుకూల పద్ధతులను అవలంబించాలని సూచించారు. రాబోయే రబీ కాలానికి రైతులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. మినుము విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేసే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. పంటలల్లో నూతన సాంకేతిక మార్గదర్శకాలపై రైతులకు వివరించారు.

ప్రచారం చేపడుతున్న నాయకులు

రహదారి నిర్మించాలని నిరసన

ప్రజాశక్తి-జి.మాడుగుల: మండలంలోని గెమ్మెలి పంచాయితీ గోగుగురాయి చిన్న కొత్తూరు గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆదివాసీ గిరిజనసంఘం ఆధ్వర్యం లో జి.మాడుగుల మండల కేంద్రం నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్నపడాల్ మాట్లాడుతూ, గొడుగు రాయి గ్రామంలో గత ప్రభుత్వం హయంలో 2023 సంవత్సరంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరాసన కార్యక్రమాలు చేయడంతో 49 లక్షలతో గ్రావెల్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనికి కాంట్రాక్ట్ పని పూర్తి చేయకుండా పదిలేసారన్నారు.. ఇప్పుడు మళ్లీ బిటి రోడ్డు మంజూ చేసి పనులు ఇంకా ప్రారంభించడం లేదన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. సాగు చేస్తున్న రైతులకు పోడు భూమికి పట్టాలు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా గుడుగురాయి. చిన్న కొత్తూరులో రోడ్డు వేయాలన్నారు. రోడ్డు నిర్మాణంపై డిసెంబర్ 5వ తేదీన చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు వంజారి పిన్నమనాయుడు, వార్డు మెంబర్ వంజారి నారాయణమ్మ, గ్రామస్తులు వంజారి కృష్ణ , సుభద్రమ్మ, కొరబు బొంజు నాయుడుచ కొర్రా పార్వతమ్మ ,కొర్రా నారాయణ పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని ఇస్తున్న ఆదివాసీ గిరిజన సంఘం నేతలు

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఐటిడిఎ పిఒ స్మరణ్రాజ్

ప్రజాశక్తి-రంపచోడవరం: ఏజెన్సీలో ప్రభుత్వ గురుకులాల్లో, ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రంపచోడవరం ఐటిడిఎ పిఒ స్మరణ్రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎప్పటికప్పుడు వేడివేడి ఆహార పదార్థాలు అందజేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. నిత్యావసర సరుకులు వెండర్లు ఏ విధంగా అందజేస్తున్నదీ ఆరా తీశారు.

విద్యార్థులతో భోజనం చేస్తున్న పిఒ స్మరణ్రాజ్

విద్యార్థులతో కలసి భోజనం చేశారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు పాఠాలు బోధించాలన్నారు. వంటశాల, స్టోర్ రూమును పరిశీలించారు. పాఠశాల ప్రాంగణంను ఎప్పటిక ప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఉపాధ్యా యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

30న నవోదయ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి- విఆర్పురం: చింతూరు డివిజన్ పరిధిలో నవోదయ మోడల్ పరీక్ష అబ్దుల్ కలాం స్కూల్లో ఈ నెల 30వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ యం. డి. సాదత్ తెలిపారు. డిసెంబర్ 13 న జరిగే నవోదయ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు పరీక్ష విధానంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్నవారు 29వ తేదీ ఉదయం పది గంటల లోపు తమ పేర్లు విఆర్పురం అబ్దుల్ కలాం స్కూల్లో నేరుగా కాని ఫోన్ ద్వారా (7095313079) కానీ నమోదు చేసుకోవాలని సకాలంలో పేర్లు నమోదు చేసుకున్న వారు మాత్రమే పరీక్ష రాయడానికి అర్హులన్నారు.

ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి

సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు చిన్నయ్యపడాల్

మాట్లాడుతున్న చిన్నయ్యపడాల్

ప్రజాశక్తి-చింతపల్లి : స్త్రీశక్తి పథకం కింద మహళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల ఆదాయాలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఉపాధి కల్పించాలని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్యపడాల్ డిమాండ్ చేశారు. మండలంలోని లోతుగడ్డ జంక్షన్లో వారపు సంతలో మంగళవారం ఆటో కార్మికులతో జరిగిన సమావేశంలో చిన్నయ్యపడాల్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఆటో ప్రయాణికులు భారీగా తగ్గిపోవడంతో ఆటో కార్మిక కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. నెలవారీ ఫైనాన్స్ కట్టలేక, కుటుంబ పోషణ కష్టతరమై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి అందించే రూ.15వేలు ఆర్థిక సాయం కొందరికే అందిందని, ఆటో కార్మికులందరికీ అందించాలని డిమాండ్ చేశారు. అలాగే మండల కేంద్రాలు, సంత ప్రాంతాల్లో ఆటో నిలుపుదల స్థలాలు లేకపోవడంతో రోడ్డు పక్కన నిలిపే సమయంలో షాపుల యజమానులతో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయని, తక్షణమే పోలీసు విభాగం స్పందించి అన్ని కేంద్రాల్లో ఆటో స్టాండ్లను ఏర్పాటు చేయాలని కోరారు.

లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సీఐటియు 18వ అఖిలభారత మహాసభలకు దేశ నలుమూలల నుంచి 2,000 మంది ప్రతినిధులు వస్తున్నారని, జనవరి 4న ఆర్కే బీచ్లో లక్షలాది మంది కార్మికులతో భారీ బహిరంగ సభ జరగనుందని పేర్కొన్నారు. ఈ మహాసభలకు ఆటో కార్మికులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు సంపరి రమణ, పాంగి ధనుంజయ్, శ్రీసిద్ధి వినాయక ఆదివాసీ ఆటో యూనియన్ నాయకులు అభి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలని జస్టిస్ గోపాల గౌడ పిలుపునిచ్చారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 48ఎ ప్రకారం పర్యావరణాన్ని రక్షించడం, అడవులు, వన్యప్రాణులను సంరక్షించడం రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యమని, అయితే ప్రభుత్వాలు, అధికారులు కాలుష్య నియంత్రణ బోర్డులు తమ బాధ్యతలను నిర్వర్తించకపోవడంతో పర్యావరణ పరిరక్షణ బాధ్యత ఇప్పుడు పౌరులపై పడిందని తెలిపారు. ఈ యజ్ఞంలో తాను సంపూర్ణ సహకారం అందిస్తానని చెప్పారు. వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ రాజేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రత్యేకంగా పర్యావరణ శాఖకు మంత్రులు ఉంటారని, కాలుష్య నియంత్రణ బోర్డులు ఉంటాయని చెప్పారు. కొన్ని రాష్ట్రాలలో కాలుష్య నియంత్రణ బోర్డులు కూడా లేవన్నారు. ప్రస్తుతం ఎపి ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ అధికారంలో లేనప్పుడు విశాఖపట్నం వచ్చి ముడసర్లోవ పార్కులో ఉన్న డంపింగ్ యార్డ్ను తొలగించాలని డిమాండ్ చేశారని చెప్పారు. ఇప్పుడు ఆయన అధికారంలోకి వచ్చి, ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు పర్యావరణ శాఖ మంత్రి పదవి కూడా నిర్వహిస్తున్నారని చెప్పారు. అటువంటిప్పుడు డంపింగ్ యార్డును తొలగించడానికి అభ్యంతరం దేనికని ప్రశ్నించారు.

వీధిలైట్లు వేయరూ..!

ప్రజాశక్తి-ఎటపాక: గొల్లగట్ట గ్రామంలో కొత్త విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు భద్రయ్య పంచాయతీ కార్యదర్శికి మంగళవారం వినతిపత్రం అందించారు. గ్రామంలో కొన్ని చోట్ల వీధి లైట్స్ సరిగా వెలగడం లేదనీ, మరి కొన్ని పూర్తిగా వెలగడం లేదనీ. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాట చేయాలని కోరారు. సిపిఎం మండల కమిటీ నాయకులు బుద్దుల భద్రయ్య (పీసా ఉపాధ్యక్షులు సిపిఎం సభ్యులు పెనుబల్లి భీష్మారావు (పీసా కార్యదర్శి), బుద్దులు ఏడుకొండలు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

పోలవరం జిల్లా ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి-రంపచోడవరం : రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి ఛైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ఇప్పటికే కొత్త జిల్లాల ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ల సరిహద్దుల మార్పుల పై సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంతో రంపచోడవరం కేంద్రంగా మరో జిల్లా ఏర్పాటు అంశం తాజాగా తెరమీదకు వచ్చింది. ఈ క్రమంలో పరిమిత స్థాయిలోనే మార్పులు, చేర్పులు ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

రంపచోడవరం, చింతూరు డివిజన్లను కలుపుకొని కొత్త జిల్లా ఏర్పాటు చేయడమే మంచిదని మంత్రివర్గ ఉప సంఘానికి సీఎం సూచనలు చేశారు. ఈ మేరకు రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకి మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయం చేయటం శుభపరిణామమన్నారు. ప్రత్యేక జిల్లా ఏర్పాటుపై ప్రకటన చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి పనుల్లో అలసత్వం తగదు

ఎపిడి శ్రీనివాస విశ్వనాధ్ ఆగ్రహం

ప్రజాశక్తి - రంపచోడవరం : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అలసత్వం వహిస్తున్న సిబ్బందిపై రంపచోడవరం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి శ్రామికులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం నిబంధనలు ప్రకారం చేసిన పనులు భువన్ అప్లికేషన్లో అప్లోడ్ చెయ్యకపోవడం, శ్రామికులకు పనిదినాలు కల్పించడంలో అలసత్వం వహించడం, పనులు పూర్తి చేసి ఆన్లైన్ అప్లికేషన్లో అప్లోడ్ చెయ్యకపోవడం తదితర విషయాల్లో ప్రగతి లేకపోవడాన్ని గుర్తించిన ఎపిడి కార్యాలయం సంబంధిత క్షేత్రస్థాయి సహాయకులకు, సాంకేతిక సహాయకులకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. కాగా ఎపిడి ఆదేశాలను కూడా సిబ్బంది పెడచెవిన పెట్టి ఇచ్చిన నోటీసులకు కూడా స్పందించకపోవడన్ని ఎపిడి శ్రీనివాస విశ్వనాధ్ తీవ్రంగా పరిగణించారు. ఈ సందర్భంగా సిబ్బందికి మరోసారి నోటీసులు జారిచేసి సిబ్బందిని వివరణ కోరారు. అలసత్వం వహిస్తే

మాట్లాడుతున్న ఎపిడి శ్రీనివాస విశ్వనాధ్

చర్యలు తప్పవని హెచ్చరించారు. మారేడుమిల్లి మండలానికి చెందిన సాంకేతిక సహాయకులు రామిరెడ్డి, జగ్గారావుదొర, మంగాదేవి, చినమ్మి, బివిఫ్టి రామచంద్ర ప్రసాద్, క్షేత్రసహాయకులు వెంకన్న దొరకు నోటీసులు జారీ చేశారు.

గ్రావిటీ తాగునీటి పథకం ప్రారంభం

నీటి పథకాన్ని ప్రారంభిస్తున్న సిపిఎం సర్పంచ్ సునీత

ప్రజాశక్తి-డుంబ్రిగుడ:మండలంలోని మొర్రిగూడ, సిరసగూడ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన తాగునీటి గ్రావిటీ పథకాన్ని గసభ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి సునీత ఆధ్వర్యాన మంగళవారం ఘనంగా ప్రారంబించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు ఆ రెండు గ్రామాల గిరిజనులు పూలదండలు వేసి ఘన స్వాగతం పలికారు. శిలాఫలకాన్ని ఆమె ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో తాగునీరుకు గ్రావిటీ నిర్మించడం జరిగిందన్నారు. గిరి గ్రామాల్లో సురక్షిత తాగు నీరు కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్రామంలో తాగు నీరు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామనీ తెలిపారు. గ్రామ పంచాయతీ సమస్యలపై నిరంతరం ఉన్నత స్థాయి అధికారుల ద్రష్టిలో తీసుకొని వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో గసబ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్, వార్డ్ మెంబర్స్ పి సత్యనారాయణ,పి గోపాల్, పాంగి. రాజ్ కుమార్, పి.హరి, వి ఆనందరావు, సిపిఎం నాయకులు పి.దొరబాబు, వి సుబ్బారావు, పి దర్మ రావు, కొత్తు, పద్దు బాస్కరరావు, సోమేలి. సత్యనారాయణ పాల్గొన్నారు.

జలధార తాగునీటి పథకం ఏర్పాటు

ప్రారంభిస్తున్న కంపెనీ జనరల్ మేనేజర్

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: అరకువేలి మండలం సుంకరమెట్ట పంచాయతీ కె బెడగుడలో గ్రామంలో శారద ట్రస్ట్ ఆధ్వర్యంలో దివిస్ లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో జలధార మంచి నీటి పథకం మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దివిస్ లేబరేటరీ జనరల్ మేనేజర్ వై కోటేశ్వరరావు మాట్లాడుతూ,తాగునీటి కొరతను తీర్చేందుకు ఈ స్కీమ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.కె బెడగుడ గ్రామాల్లో సుమారు 50 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నారని, నీటి సమస్యను గుర్తించిన శారద ట్రస్ట్ సభ్యులు సురేష్, వరహాలరావు చిన్ననాయుడు, దామోదర్, బాబురావు ప్రణాళిక రూపొందించి తాగునీరు అందించారు. సుంకరమెట్ట సర్పంచ్ గెమ్మెలి చిన్నబాబు, సిహెచ్ గురుమూర్తి,పి నానిబాబు,వార్డు మెంబర్ బాబురావు, ఉమామహేశ్వరరావు , రామారావు తదితరులు సహకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు,ట్రస్ట్ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పోటీల్లో ప్రీతికి ఐదు స్వర్ణాలు

పజాశక్తి-సీతమ్మధార : నగరంలోనిఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన అంతర జిల్లాల 10వ సబ్ జూనియర్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫస్టియర్ విద్యార్థిని బిపికెఎల్ ప్రీతి సత్తా చాటింది. తాను పాల్గొన్న ఐదు ఈవెంట్లలోనూ బంగారు పతకాలను సాధించి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ప్రీతిని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని పతకాలను సాధించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.

మైక్రో ఇరిగేషన్ ద్వారా సాగునీరు

ప్రజాశక్తి - రంపచోడవరం : ఏజెన్సీలోని గిరిజన రైతులకు మైక్రో ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటిడిఎ పిఒ స్మరణ్‌రాజ్ పేర్కొన్నారు. మంగళవారం రంపచోడవరం మండలం పెద్దగెద్దాడ లోని నీటి కుంటలు ద్వారా గిరిజన రైతులకు సాగునీరు అందించే విధంగా పిఒ, జిల్లా మైక్రో ఇరిగేషన్ శాఖ అధికారి రాజశేఖర్, రంపచోడవరం ప్రాజెక్ట్ హార్టికల్చర్ అధికారి దేవదానం పరిశీలించారు. ఈ సందర్భంగా పిఒ స్మరణ్‌రాజ్ మాట్లాడుతూ రంపచోడవరం ఐటిడిఎ పరిధిలోని గిరిజన రైతులకు మైక్రో ఇరిగేషన్ ద్వారా ఏర్పాటు చేసిన పంప్డ సోలార్ సెట్‌ల ద్వారా సాగునీరు అందించే విధంగా ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీలో మైక్రో ఇరిగేషన్ డ్రిప్ ద్వారా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తే ఈ ప్రాంత గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ముందుగా కొన్ని గ్రామాల్లో రైతుల భూములను పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట పంపుసెట్ల కంపెనీ అధికారులు రవికుమార్ పాల్గొన్నారు.

పోషకాహార లోపంతోనే వ్యాధులు

ప్రజాశక్తి-వై.రామవరం: పోషకాహార లోపంతోనే వ్యాధులు సంక్రమిస్తాయని జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధనా సంస్థ, రాజమండ్రి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.సుమన్‌కళ్యాణి తెలిపారు. కె.ఎర్రగొండ పంచాయతీ రేగడిపాలెంలో సర్పంచ్ వెదుర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఐసిఎఆర్, జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ, సిటిఆర్ఐ, పూర్వపు కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ రాజమండ్రి వారిచే గిరిజన ఉపప్రణాళిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పూర్ణ బిందు, డాక్టర్ హేమ, డాక్టర్ కృష్ణకుమార్ సూచనలు, సలహాలు అందించారు. నువ్వుగంటిపాలెం గ్రామ ఆదివాసీ మహిళలకు రూ.1500 విలువ కలిగిన 50 పోషకాహార కిట్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బాపన్నదొర, ఆర్‌పి రేషన్ బ్లాక్‌ఆఫీసర్ లోవరెడ్డి పంచాయతీ కార్యదర్శి సంతోష్ సచివాలయాల సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడి సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సీలేరు మార్కెట్ సెంటర్‌లో షూటింగ్, (ఇన్‌సెట్‌లో) షూటింగ్‌లో హీరో రవితేజ

మార్కెట్ సెంటర్‌లో షూటింగ్

ప్రజాశక్తి -సీలేరు: జికే వీధి మండలం సీలేరు మార్కెట్ సెంటర్‌లో సినిమా షూటింగ్ సందడి నెలకొంది. రవితేజ, ప్రియా భవానిశంకర్ హీరో, హీరోయిన్లుగా మైత్రీ మూవీస్ బ్యానర్‌పై శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందిస్తున్న కొత్త సినిమా మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సీలేరు మార్కెట్‌లో పళ్ళు, ఫ్రూట్ జ్యూస్ స్వీట్‌షాప్, జోళ్ళుషాప్ దుకాణాలు వద్ద హీరో హీరోయిన్లతోబాటు బేబీ నక్షత్రపై పలు సన్నివేశాలు చిత్రీకరించారు. సీలేరు దారకొండ పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో జనాలు తరలి వచ్చారు. ఎస్ఐ యాసీన్, సిఆర్‌పిఎఫ్ స్పెషల్ పార్టీ పోలీసు బలగాలు షూటింగ్ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు.

హిందుస్థాన్ షిప్‌యార్డ్ చేయూత

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా, లెప్రసీ సొసైటీ సహకారంతో అట్టడుగు వర్గాలకు మద్దతు ఇచ్చేందుకు సామాజిక కార్యక్రమాన్ని నిర్వహించింది. పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పెదపెంకి గ్రామంలో ఉన్న 132 మంది బోదకాలు (ఫైలేరియా) రోగులకు మెడికల్ ఫుటోవేర్ (పాదరక్షలు), స్వీయ-సంరక్షణ మెడికల్ కిట్‌లను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమం ద్వారా హిందుస్థాన్ షిప్‌యార్డ్ సామాజిక సంక్షేమం పట్ల నిబద్ధతను చాటుకుంది. తమ వ్యాపార కార్యకలాపాలకు మించి సమాజానికి సానుకూలంగా సహకరించాలనే దార్శనికతకు అనుగుణంగా హెచ్ఎస్ఎల్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

ఐసిటిసి సంచార వాహనం ప్రారంభం

ప్రజాశక్తి పాడేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా ముఖ్యంగా గిరిజన దూర ప్రాంతాల ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి రోగులకు సేవలందించుటకు మొబైల్ ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ టెస్టింగ్ సెంటర్ ఐ సి టి సి వాహన సేవలు మరింత కీలకం కానున్నాయని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణకు కొత్త సంచార ఐసిటిసి వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంచార ఐ సి టి సి వాహనం ఇంటింటికి వెళ్ళి కౌన్సెలింగ్, టెస్టింగ్ అవగాహన కార్యక్రమాలను అందించనున్నదని తెలిపారు. ప్రజలకు వ్యాధి పై అవగాహన పెంచేందుకు ఈ వాహనం కీలక పాత్రపోషిం చుందన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణమూర్తి నాయక్ మాట్లాడుతూ,రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సమకూర్చిన సంచార హెచ్ఐవి కౌన్సిలింగ్ పరీక్ష కేంద్రాన్ని జిల్లాకు కేటాయిం చడం జరిగిందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైద్య కేంద్రాలకు దూరంగా ఉండి హెచ్ఐవి సర్వీసెస్ అందుకోలేని ప్రదేశాలకు, హైరిస్క్ జనాభా ఉన్న ప్రదేశాలకు, పారిశ్రామిక కేంద్రాలలో పని చేస్తున్న వలస కూలీలకు జిల్లాలోని పాజిటివ్స్ తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలలో ఈ సంచార వాహనం సేవలందిస్తుందన్నారు. హెచ్ఐవి బారిన పడకుండగా ప్రతి ఒక్కరు తెలుసుకొని జాగ్రత్త పడాలని ఆయన సూచించారు.

వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

జిల్లా లెప్రసి ఎయిడ్స్, టిబి నియంత్రణ అధికారి కిరణ్ కుమార్ ప్రసంగిస్తూ ప్రతి రోజు హెచ్ఐవి టిబి, సుఖ వ్యాధులపై అవగాహన కల్పిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ టెక్నికల్ నిపుణులు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులు, డి ఎం డి ఒ ఎస్ చిరంజీవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కిరణ్, కైలాష్,చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతో విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి-పాడేరు టౌన్: నిబద్ధతతో విధులను నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సమగ్రశిక్ష ఎపిసి పిఎ స్వామినాయుడు అన్నారు. పాడేరులోని కాఫీ హౌస్ లో మంగళవారం పాడేరు డివిజన్ సమగ్ర శిక్ష ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమగ్ర శిక్ష సిబ్బంది విధులు, తదితర అంశాలను వివరించారు. జిల్లా కార్యాలయం నుండి అడిగిన సమాచారం తగు సమయంలో అందజేయాలన్నారు. మండల పరిధిలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ వేసుకుని నిబద్ధతతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మండల పరిధిలోని సమగ్ర శిక్ష సిబ్బందికి రావాల్సిన బెనిఫిట్ లు సకాలంలో అందేలా చూస్తానని, ఏమైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. మండలాల్లోని వివిధ అంశాలపై రివ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు డివిజన్లోని 11

సమగ్రశిక్ష ఎపిసి పిఎ స్వామినాయుడు

మండలాల సమగ్రశిక్ష సిబ్బంది, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సిఆర్ఎంటిలు, ఐఇ ఆర్పీలు, పిటిఐలు, పాల్గొన్నారు.

గిరిజనులకు చీరలు, పంచెల పంపిణీ

పంపిణీ చేస్తున్న మేనేజర్

ప్రజాశక్తి-చింతపల్లి : చింతపల్లి మండలం లమ్మసింగి పంచాయతీ పరిధి పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన చెరువులవేనం, మేఘాల కొండ ప్రాంతాల్లో నివసించే 120 మంది గిరిజన కుటుంబాలకు మంగళవారం చీరలు, పంచెలు పంపిణీ చేశారు. విశాఖపట్నం ఆధారంగా పనిచేస్తున్న ఎయు ఎవర్ గ్రీన్ ఇంజనీర్స్ షాన్ చారిటీ సహకారంతో, సంతోషం చారిటీ ఫౌండర్, పర్యాటక శాఖ మేనేజర్ సూరెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో పాల్గొన్న దాతలైన 15 మంది ఇంజనీర్లు, మాజీ సర్పంచ్ కె.రఘునాథ్ స్థానికులతో కలిసి గిరిజనులకు అందజేశారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి- పాడేరు: జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్కిల్ డెవలప్మెంట్, ఫుడ్ సేఫ్టీ, డిజేబుల్ వెల్ఫేర్, బ్యాంకింగ్, లేబర్, డ్వామా అధికారులతో ఆయా మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించి పురోగతిలో ఉన్న పనులపై మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులు నెలాఖరులో పూర్తిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి చదువుకొని ఖాళీగా ఉన్న యువతీ యువకులను శిక్షణ ఇప్పించి తద్వారా ఉపాధి కల్పించాలని సూచించారు.

వారపు సంతలలో నకిలీ వస్తువుల విగ్రహాలు, ఫుడ్ ప్రాసెసింగ్ లో కల్తీ జరగకుండా ఎంపీడీవో ఎమ్మార్వో ఫుడ్ ఇన్స్పెక్టర్ కమిటీగా ఏర్పడి హోటల్స్, షాపులు తనిఖీలు నిర్వహించి కల్తీ సరుకులు విక్రయాలు లేకుండా చూడాలన్నారు. గ్రామస్థాయి సర్వేలో 0 నుండి ఐదు సంవత్సరాల వికలాంగ పిల్లల సర్వే ఏఎన్ఏంలతో, ఆశ వర్కర్స్ లతో సర్వే నిర్వహించి వారికి రావలసిన రాయితీలు వచ్చే విధంగా చూడాలన్నారు. భవన నిర్మాణకార్మికులకు ఇన్సూరెన్సులు చేయించాలని, ఎన్ ఆర్ ఈ జి ఎస్ లో పని చేసే వారికి వంద రోజుల పని దినాలు ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపీఓ పి. ప్రసాద్, డ్వామా పీ డి, కార్మిక శాఖ పాల్గొన్నారు.

'రైతన్న మీకోసం' సద్వినియోగం చేసుకోవాలి

అవగాహన కల్పిస్తున్న మాజీ ఎంపిపి డాక్టర్ తీగల ప్రభ

అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ ఇడి బాబూరావునాయుడు

ప్రజాశక్తి -గంగవరం: రైతన్న మీకోసం పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపిపి డాక్టర్ తీగల ప్రభ అన్నారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మాజీ ఎంపిటిసి కోసు బుల్లియమ్మ, టిడిపి నాయకురాలు సారపు సత్యవేణి, విఆర్ఒ వెంకన్న దొర, నాగేశ్వరరావు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: ప్రకృతి వ్యవసాయం వలన రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబురావునాయుడు అన్నారు. మండలంలోని శరభవరం పంచాయతీ వనకరాయిలో సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి అధ్యక్షతన రైతన్న మీకోసం నిర్వహించారు. ఎపిసిఎన్ఎఫ్ ఈడి బాబూరావునాయుడు మాట్లాడుతూ సహజ వనరులతో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక రంగాలన్నింటిలో ఆర్థికంగా ఎదగాలని, ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. ఏఎస్ఆర్ జిల్లా ఎపిసిఎన్ఎఫ్ డిపి భాస్కరరావు మాట్లాడుతూ పల్లెల్లో ఉండే ఆదాయం పల్లెలోనే ఉండాలని, పట్టణప్రాంత ఆదాయం పల్లెలకు రావాలన్నారు. రంపచోడవరం నియోజకవర్గం మార్కెట్‌కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఐసిఆర్‌పి మంగారత్నం, సిఆర్‌పిలు రామస్వామి, నాగరాజు, రాము, రైతులకు సంఘ సభ్యులకు ప్రకతి వ్యవసాయ ఇన్‌పుట్ తయారు చేసి చూపించారు. కార్యక్రమంలో వివిఎ సంధ్య, విఆర్ఒ మురళి, హౌసింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-సీలేరు: ప్రతిరోజు విద్యార్థులు ఉదయం లేచిన వెంటనే బ్రీథింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం వలన ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుందని వైద్యాధికారి పసుపులేటి నారాయణరావు సూచించారు. జికె వీధి మండలం సీలేరు ఎపి గురుకుల పాఠశాలలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు ఆహారం తినే ముందు చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. సిక్‌రూము, టాయిలెట్స్ తనిఖీ చేశారు. టాయిలెట్స్, బాత్రూమ్ పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని ప్రిన్సిపల్ బుచ్చిబాబుకి సూచించారు. విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎటువంటి సమస్యలు తలెత్తినా వెంటనే పిహెచ్‌సికి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ త్రినాథ, ఉపాధ్యాయులు

విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ నారాయణరావు

హెల్త్ సెక్రటరీ గౌరమ్మ, సంచార చికిత్స డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉష, ఆశా కార్యకర్తలు కరుణామని, సుమిత్ర, సంగీత తులసి చందు పాల్గొన్నారు.

మైనింగ్ సమస్య
జఠిలం చేయడం సరికాదు

సిపిఎం రంపచోడవరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ

ప్రజాశక్తి-రంపచోడవరం : మైనింగ్ విషయమై సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు ఆదివాసీల మధ్య గొడవలు సృష్టించే విధంగా సమస్యను జఠిలం చేయడం సరైంది కాదని సిపిఎం రంపచోడవరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ అన్నారు. మంగళవారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ సర్సాపురం, దిరిసనపల్లి గ్రామాల పరిధిలో మైనింగ్ వల్ల నష్టం జరుగుతోందని న్యాయం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొంతకాలం నుండి ఆందోళన చేస్తున్నామన్నారు. ఆదివాసీ నాయకులపై జరిగిన దాడిని సిపిఎం జిల్లా కమిటీ తరపున ఖండిస్తున్నామని, సమస్య పరిష్కారానికి ఐటిడిఎ పిఒ, సబ్ కలెక్టర్ జోక్యం చేసుకోవాలని మైనింగ్ వల్ల ఖనిజసంపదను దోచుకెళ్తున్నారు తప్ప గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి ఏమాత్రం ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. ఐటిడిఎ పిఒ, సబ్ కలెక్టర్ వెంటనే ఈ వివాదంపై స్పందించి క్వారీపై జరుగుతున్న వివాదంపై ఆదివాసీల మధ్య ఘర్షణను వెంటనే నిలుపుదల చెయ్యాలని అక్రమ క్వారీలపై తక్షణమే చర్యలు తీసుకుని ఆదివాసీలకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

విజయశ్రీ బ్లడ్ సెంటర్ సీజ్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ :
నగరంలోని మహారాణి పేట బుధవారపు గార్డెన్స్‌లో విజయశ్రీ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంఎస్ విజయశ్రీ బ్లడ్ సెంటర్ లైసెన్స్‌ను సస్పెండ్ చేసి బ్లడ్ బ్యాంక్‌ను మంగళవారం సీజ్ చేసినట్లు డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు మీడియాకు తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు తాము జరిపిన ఆకస్మిక తనిఖీలలో ఇక్కడ తీవ్రమైన నాణ్యతా ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. అర్హత లేని సిబ్బందితో పని చేయిస్తూ, సరైన వైద్య అధికారుల పర్యవేక్షణ లేకుండా రక్త సేకరణ చేస్తున్నారని, సరైన నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని తాము గమనించామని తెలిపారు. సంబంధిత అధికారుల నివేదిక ఆధారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్, లైసెన్సింగ్ అథారిటీ ఎం.పాండురంగ ప్రసాద్ ఆదేశాల మేరకు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ బ్లడ్ సెంటర్ అన్ని కార్యకలాపాలను తక్షణమే నిలిపివేసున్నామని తెలిపారు.

జాతీయ ఆర్చరీ పోటీలకు ఎంపికైన
సాయితేజకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పాడేరు: జాతీయ స్థాయిలో క్రీడా ప్రతిభను చాటుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తన దాతృత్వాన్ని చాటు కుని ప్రోత్సాహాన్ని అందించారు. సబ్ జూనియర్ నేషనల్ ఆర్చరీ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యార్థి వంతాల లలిత్ సాయి తేజకు జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విలువిద్యకు ఏకగ్రత అవసరమన్నారు. మంచి కృషి పట్టుదలతో సాధన చేసి మొదటి స్థానంలో నిలిచి జిల్లాకు తద్వారా రాష్ట్రానికి మంచిపేరు తీసురావాలన్నారు. హుకుంపేట మండలం, శోభకోట పంచాయతీకి చెందిన వంతల లలిత్ సాయి తేజ, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అరకు స్పోర్ట్స్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్నాడు. ఆర్చరీ (విలువిద్య)లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్న ఈ విద్యార్థి, రాబోయే సబ్ జూనియర్ నేషనల్ పోటీలలో తెలుగు రాష్ట్రం తరపున పాల్గొనేందుకు ఎంపికయ్యాడు. జిల్లా కలెక్టర్, లలిత్ సాయి తేజను అభినందించారు. విద్యార్థి ప్రతిభను గుర్తించి, జాతీయ స్థాయి పోటీలకు హాజరయ్యేందుకు వీలుగా ప్రయాణ మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. లలిత్ సాయి తేజ ఈనెల 30వ తేదీన అరుణాచల్ ప్రదేశ్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు, స్పోర్ట్స్ స్కూల్ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక సహాయాన్ని ఇస్తున్న కలెక్టర్

28న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఈ నెల 28వ తేదీ శుక్రవారం పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, నైపుణ్య జిల్లా అధికారి పి.రోహిణి మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులకు ఇది ఒక సువర్ణావకాశం అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 12 కంపెనీలు పాల్గొంటున్నాయని, 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారెవరైనా ఈ మేళాలో పాల్గొనడానికి అర్హులన్నారు. చదువుకున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని రోహిణి సూచించారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 6302636174 లేదా 7569923256 నెంబర్లను సంప్రదించవచ్చు నని తెలిపారు.

విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-జి.మాడుగుల : కౌమార దశ బాలికల ఆరోగ్యం, పోషకాహారం, విలువలతో కూడిన విద్యపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని రెండు బాలికల ఉన్నత పాఠశాలల్లో మంగళవారం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ వైద్య నిపుణులతో కలసి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. బంధవీధిలోని జిటిడబల్యూ బాలికల హైస్కూల్‌ను, అనంతరం జి. మాడుగుల గాంధీనగర్ గర్ల్స్ హైస్కూల్‌ను బృందం సందర్శించి విద్యార్థినులకు ఆరోగ్యం, సామాజిక అంశాలపై కీలక అవగాహన కల్పించారు. కౌమార దశ బాలికల ఆరోగ్యం, ముఖ్యంగా రుతుస్రావ పరిశుభ్రత పాటించవలసిన ఆవశ్యకతను వివరించారు. శరీరానికి అవసరమైన విటమిన్లు, ప్రోటీన్లు, కార్బొహైడ్రేట్లు సమతుల్యంగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. సరైన పోషకాహారం ఎదుగుదలకు, శారీరక దధత్వానికి, మంచి ఆలోచనా శక్తికి, చదువుపట్ల ఏకాగ్రతకు దోహదపడుతుందని, రక్తహీనత వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు. ప్రతీ రోజు కనీసం ఒక గంట వ్యాయామం చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడి, చదువుపట్ల ఆసక్తి పెరుగుతుందని అవగాహన కల్పించారు. ట్రైబల్ వెల్ఫేర్ డీడీ పరిమళ, అసిస్టెంట్ ప్రొఫెసర్ వివేక వర్ధని, లెక్